సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సహాయనిధి చెక్కులను స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బాధితులకు వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అందచేశారు. క్యానర్స్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న కళ్యాణం శ్రీనివాసరావుకు రూ.4లక్షలు, పాగోడుకు చెందిన చల్లా అక్షయ్‌కు రూ. 1.50లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, సురంగి నర్శింగరావు, రావాడ మోహన్‌రావు, బుద్ధల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం... కేసు నమోదు

విశాలాంధ్ర-కొత్తూరు : రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి పార్లకిముండికి చెందిన నిగ్గు సింహాచలం 3.6లక్షల రూపాయలు తీసుకొని తమను మోసం చేసారంటూ కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెందినట్లు ఎస్.ఐ గోవింద్ విలేకరులకు తెలిపారు. కొన్నాళ్ళ క్రితం పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని నమ్మించి డబ్బులు ఇచ్చామని ఏక్సైజ్‌శాఖలో సింహాచలం ఉద్యోగం చేసి రిటైర్మెంట్ అయ్యారు. అలాంటి వ్యక్తి తమను నమ్మించి మోసం చేశారు. ఉద్యోగాలు లేవు మా డబ్బులు ఇవ్వలేదు అని దేవదాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతనేకాక కొత్తూరుకు చెందిన రమేష్ దగ్గర కూడా 1.5 లక్షల రూపాయలను ఉద్యోగాలిస్తామని సింహచలం తీసుకున్నారు. తమకందిన ఫిర్యాదులమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ గోవింద్ తెలిపారు.

వత్యల్య పథకం గడువు 15కు పెంపు

విశాలాంధ్ర-కొత్తూరు : అనాథ పిల్లలను అక్కున చేరవహుకొనే పథకానికి ధరకస్తూ ల గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడి గించినట్లు కొత్తూరు ఐసీడీస్ ప్రాజెక్ట్ అధికారిని విమలారాని మంగళవారం మీడియా కు ఒకే ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల లోపు అనాథలు, తల్లిదండ్రులున్నా పిల్లల్ని ఆర్థిక భారంతో లేదా ఒంటరి, అనారోగ్య కారణాలతో పెంచి, విద్యాబుద్ధులు చెప్పించగా లేని పిల్లల్ని ఐసీడీస్ ద్వారా ఆదుకోవడం జరుగుతుంది, ఇలాంటి వారు ప్రభుత్వం వత్యల్య పథకం క్రింది ఆదుకోవడం కోసం చేసే దరఖాస్తుల గడువు పొడిగించినట్లు సీడీపీఓ విమలారాణి తెలిపారు.

మృతుల కుటుంబాలకు మంత్రి డా.సీదిరి పరామర్శ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బుధవారం పరామర్శించారు. వెనుకబడిన తరగతుల వసతి గృహ విశ్రాంతి అధికారి చీడి మల్లేశ్వరరావు, కిక్కర వసంతులు, డోకి భార్గవి కుటుంబ సభ్యులను కలిసి వారి మృతుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పలాసకు చెందిన కింజరావు ప్రకాశ్ ఇంటి వద్దనే చికిత్స పొందు తున్న సమాచారం తెలుసుకున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట వైసీపీ పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ భవానీ, పలాస మున్సిపల్ వైస్ చైర్మన్ బొర క్రిష్ణారావులు ఉన్నారు.

వక్ఫ్ స్థలాల పరిశీలన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణం పరిధిలోని వక్ఫ్‌బోర్డు స్థలాలను బుధవారం వక్ఫ్‌బోర్డు బృందం పరిశీలించింది. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కమీషనర్ ఆదేశాలతో విజయవాడకు చెందిన వక్ఫ్‌బోర్డు సర్వే కమీషన్ సర్వేయర్లు హనుమంతు, శివ, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ అబ్దుల్ సాధిక్ షేక్, రజాఖాన్, స్థానిక ముస్లిం పెద్దలు జోహర్‌ఖాన్ తదితరులతో కలిసి స్థానికంగా పర్యటించి వక్ఫ్‌బోర్డు స్థలాలు, స్మశానాలు, ఇతర సాగు భూములను సందర్శించారు. వక్ఫ్ ఆస్థుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని, అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అక్రిడేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఏపియుడబ్ల్యూజే

విశాలాంధ్ర-అరసవల్లి : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ డివిఆర్ఓ బాల్మాన్ సింగ్‌కు కలిసి మెమొరాండం సమర్పించిన జర్నలిస్టులు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఈశ్వరరావుడిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఈసందర్భంగా జర్నలిస్టులు కలిసి డివిఆర్‌ఓకు మెమొరాండం సమర్పించారు. తక్షణమే నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలని, అపరిష్కృతంగా ఇంటి పట్టాల సమస్యను పరిష్కరించాలని, వీటితోపాటు జర్నలిస్టులకు హెల్త్ స్కీం వర్తింపచేయాలని, . ఇటీవల ప్రకటించిన అసంబంధ జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించి డివిఆర్ఓ వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామ్మన రాష్ట్ర కార్యవర్గ ఎంవి మల్లేశ్వరరావు, జర్నలిస్ట్ ప్రతినిధులు జీవీ నాగభూషణ్, నవ చైతన్య చౌదరి సత్యనారాయణ, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 16న చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర -శ్రీకాకుళంటౌన్: నగరంలోగల ఎన్‌జిఒ హెూమ్ లో ఈరోజు జై భారత్ ఎస్సీ ఎస్టీ బీసీలు పోరాట సంస్థల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు చలో విజయవాడ కార్యక్రమ కరపత్ర: ఆవిష్కరణను శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు రణభేరి సభ పోస్టల్ ఆవిష్కరించారు. దేశంలో సామాజిక న్యాయం, సాధికారిత, కుల నిర్మూలన కోసం తీవ్రంగా కొన్ని దశాబ్దాలుగా కృషి చేస్తున్న జై భారత్ సంస్థ ఏ కార్యక్రమం చేపట్టిన అది దేశభక్తి యుత సామాజిక, మానవత్వం, మత సామరస్యాల పై నిరంతరం విప్ల పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ జై భారత్ సంస్థ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి సి న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ జి.ఇందిరప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్, వాకర్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు జోగినాయుడు, జై భారత సభ్యులు జి.వి.నాగభూషణరావు, బొడ్డేపల్లి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-రణస్థలం : మండలం రణస్థలం పంచాయితీలో ఉపాధి హామీ పనులను లాంచన రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీనాయుడు ప్రాయంగా ప్రారంభించారు. పంచాయతీలో గల ప్రజలు ఎవ్వరు వలసలు పోకుండా, సరైన గిట్టుబాటు ధరలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నందున, ఈ ఉపాధి హామీ పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం పనుల ద్వారా పంచాయతీలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంటు పిన్నింటి శ్రీను, లంక రామారావు, రమణ, గ్రామ పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం : మండలంలోని 13 సచివాలయాలను బుధవారం పాత పట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పర్యటించి మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ కార్యకర్తలు సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లతో మా భవిష్యత్తు నువ్వే అంటూ హెూరెత్తించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఇంటికి గృహ సారథులతో వెళ్లి సీఎం జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిది తెలుసుకొని 2024 ఎన్నికల్లో మళ్ళీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపించేలా ఓట్లు వేయించాలని కోరారు. మాట మీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికి జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ 99శాతం పార్టీలకతీతంగా నెరవేర్చారని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, సర్పంచ్ డి సుందరమ్మ, ఎంపీడీఓ, బి.శైలజ, హిమండలం పంచాయతీ ఇంచార్జి ఈఓ ఎ.నర్సింగరావు, సర్పంచ్‌లు, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండలం లోని పెద్ద బల్లిపుట్టుగ గ్రామంలోని బచ్చల తేజేశ్వరావు గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. కుటుంబ పెద్ద కిడ్నీ వ్యాధి బారిన పడడం తో ఆర్థిక ఇబ్బందులు ఆ కుటుంబానికి పెనుభారంగా మారాయి. విషయాన్ని తెలుసుకున్న అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్, సీతయ్య ఫౌండేషన్ పరామర్శించి వ్యాధిగ్రస్తుడికి 3వేలు రూపాయలు, ఒక రైస్ బ్యాగ్ అందజేసి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న వారిని తమ చేత అయిన సహాయం అందించి భరోసానివ్వడమే అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ముఖ్య ఉద్దేశం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, సభ్యులు లలిత బిసాయి, సునీత రౌలో, గోపి బిసాయి, రాజేష్ మజ్జి, ప్రవిన్ మజ్జి, కలోస్రి దనుజయం, రాజు, నరసింహ బిసాయి, జయసేన్ మజ్జి, ఓంకార్ మజ్జి, భారతి, మద్ది వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌కు వెళ్లి ఫించన్‌ను అందజేసిన వలంటీర్ పద్మావతి

విశాలాంధ్ర-పాతపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ సేవే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ లోని ఒకటవ సచివాలయం పరిధిలోని హరిజన వీధికి చెందిన నాగుల మోహన్‌రావు(7) అనే బాలుడు విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో అనారోగ్య కారణంగా డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. సదరు విషయం తెలుసుకున్న పాతపట్నం-1 సచివాలయ వలంటీర్ సిహెచ్ పద్మావతి సహృదయంతో పాతపట్నం నుంచి విశాఖపట్నం హాస్పిటల్ కు వెళ్లి అతనికి రాష్ట్ర ప్రభుత్వం వారు ఇస్తున్న వైఎస్సార్ ఫించన్ కానుక డబ్బులు 10,000 /- రూపాయలను అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెంది, అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో సతమతమవుతున్న తమ కుటుంబానికి ఫించన్ డబ్బులు విశాఖలో కెజీహెచ్‌కు నేరుగా అందించిన వలంటీర్ పద్మావతికి బాలుడు తల్లిదండ్రులు నాగుల సుందరరావు, పార్వతి దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఫించన్ డబ్బులు అనారోగ్య సమస్యలతో ఉన్న తమకు ఆర్థిక సహాయంగా చాలా ఉపయోగపడుతుందన్నారు. వలంటీర్ పద్మావతికి పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అభినందనలు తెలియజేశారు.

ఏఎస్ఐ కుటుంభానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విధి నిర్వాహణలో రోడ్డు ప్రమాదం బారిన కోలుకున్న కొద్ది రోజులకే తిరిగి అనారోగ్యంతో ఇటీవల మరణించిన కవిటి ఏ.ఎస్.ఐ డి.వి. భాస్కర రావు కుటుంభానికి జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా డెత్ రిలీఫ్ పండ్‌ను బుధవారం అందజేసారు. మృతుని భార్య భారతికి లక్ష రూపాయల చెక్కును పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆర్.కృష్ణంనాయుడు, కె.భుజంగరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. రాధాకృష్ణ, మాజీ అధ్యక్షుడు కెళ్ళి అప్పన్నలు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ గోవిందరావు, హెచ్.సి. రామారావు, కవిటి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: బాబూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు నడవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా బుధవారం అరసవల్లి కూడలిలో ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల కోసం అహర్నిశలు శ్రమించి స్ఫూర్తినిచ్చినట్లు వివరించారు. బీహార్‌లోని ససరాం నియోజక వర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటు సభ్యులుగా, 30 ఏళ్ల పాటు వివిధ శాఖల మంత్రిగా పనిచేసినట్లు చెప్పారు. భారత దేశంలో ఆయన హరిత విప్లవం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి. శాంతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. గెద్దమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు, తహసీల్దార్ వెంకటరావు, దళిత సంఘాల నాయకులు నాయకులు బోసు మన్మధరావు, రానా శ్రీనివాసరావు, కె. వేణు, త్రైక్వాండా శ్రీను, దాసరి తిరుమలరావు, ఎస్వి రమణ మాదిగ, అలజంగి చిన్నారావు, చింతాడ చిన్నారావు, చింతాడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

విశాలాంధ్ర-పలాస : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్‌ని ఆయన తన జీవితాన్ని వారి అభ్యున్నతి కోరకే కృషి చేశారని, మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం 116వ జయంతి సందర్భంగా కాశీబుగ్గ సంత మైదానంలో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు అఖండ భారతవనికి మాజీ ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప యోధుడని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్ మీసాల సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, ఎంఇవో సి.హెచ్.శ్రీనివాసరావు, పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, ఉర్నాన అప్పలరాజులు పాల్గొన్నారు. అలాగే పలాస మున్సిపల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ కమిషనర్ యాదం అప్పలస్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందసలో : బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలు

అచరణీయమైనవని ఎంపిడివో తిరుమలరావు అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవనరావు సంఘ సంస్కకర్త అని, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైంలో : సామాజిక

సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎస్పీ రాధిక కొనియాడారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకను నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు సామాజిక సమానత్వం కోసం పోరాడి వివక్షను జయించిన పోరాట యోధుడుని, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో బాబూ జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీలు, వి.టి.పి. విఠలేశ్వరరావు(క్రైమ్), డీఎస్పీలు ఎం.మహేంద్ర, ఎస్ బాలరాజు, డి.ప్రసాదరావు, ఎస్. వాసుదేవ్, జి శ్రీనివాసరావు, ఏ.ఓ.శివా రామ రాజు, ఆర్.ఐ.లు, ఉమామహేశ్వరరావు, ప్రదీప్, సీఐలు, శ్రీనివాస రావు, ప్రసాదరావు, ఎస్.ఐలు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్‌లో : జాతీయ బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రవతి రావు అధ్యక్షతన జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే పార్క్‌లోగల బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద 116వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వి. రవి

కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహం బహుకరించిన కర్త దీర్ఘసి తిరుమల, అల్ ఇండియా దళిత రైట్స్ ఫామ్ జిల్లా అధ్యక్షులు కంట వేణు, ఎంఆర్‌పీఎస్ నాయకులు రాణా శ్రీనివాస్, దాసరి తిరుమల, కొత్తకోట నిలయ్య, చిన్నారావు పెద్దపాడు, బొదల రాజారావు, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సమకాలికులు, కేంద్ర మంత్రిగా అనేక శాఖలు చేపట్టారని, భారత ఉపప్రధాని గా, పదవి చేపట్టి, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తూ, వారి హక్కులు రాజ్యాంగం ప్రకారం అమలుకు చాలా కృషి చేశారన్నారు.

శ్రీకాకుళం రూరల్‌లో : డా.బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా శ్రీకాకళం జిల్లా ప్రజా పరిషత్, కార్యాలయములో ఉదయం 9 గం. లకు జిల్లా పరిషత్ సి.ఇ. ఓ వెంకట్ రామన్ డా. బాబు

జగజీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వివిధ సెక్షన్‌ల పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె. శివ శంకర్ మిల్ జంక్షన్‌లో ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాల వేసి అంజలి ఘటించారు. చక్రవర్తి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయ కోవిదుడు అని అన్నారు. శివశంకర్ మాట్లాడుతూ మొదటి క్యాబినెట్‌లో కార్మిక మంత్రితో పాటు, వివిధ శాఖల మంత్రి గాను, దేశానికి ఉపప్రధానిగా కూడా పని చేసారని

గుర్తుచేశారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రయత్నించారని, నేటి యువత ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకుని అలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగాధిపతి ఎల్. ప్రసాద్, లైబ్రేరియన్ కమల్ కుమార్‌తో పాటు కామేశ్వర రావు, చైతన్యస్వరూప్, పవన్ కుమార్, అశోక్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంతబొమ్మాలి మండలం జడ్పిటిసి పాలవసంతరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, ఈఓ ఆర్డీ హనుమంతు శశిభిషణరావు, ఉపాధిహామీ పథకం ఈసి మునీంద్ర, వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు, న్యాయవాదులు సమాజ హితులు

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు
- జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : విలేకరులు, న్యాయవాదులు సమాజ హితం కోరేవారని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. బుధవారం శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హెూమ్‌లో జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ని సూర్యారావుకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ని సూర్యారావు మాట్లాడుతూ ఇరువృత్తుల్లో ఉన్న వ్యక్తులంతా ఎటువంటి లాభాపేక్షలేకుండా, జీత భత్యాలు ఆశించకుండా, సౌకర్యాలు లేకున్నా సమాజ సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. న్యాయవాదులు, విలేకరులు ఇకనుంచి కలసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విలేకరుల సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఎదురైనప్పుడు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు శాసపు జోగి నాయుడు, కొంక్యాన వేణుగోపాల్, చౌదరి లక్ష్మణరావు, బగాది అప్పలనాయుడు, అల్లు యుగంధర్, గేదెల ఇందిరా ప్రసాద్‌లు మాట్లాడుతూ ఎన్ని సూర్యారావు మూడోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన అజాతశత్రువు అని, అందరివాడని, సేవా కార్యక్రమంలో ముందుంటారని కొని యాడారు. అటువంటి వ్యక్తి బార్ అసోసియేషన్ కు మరిన్ని సార్లు ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ని సూర్యారావును జర్నలిస్ట్ సంఘాల, నాయకులు జర్నలిస్టులు ఘనంగా సత్కరించి మెమేంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జివి నాగభూషణ రావు, వేణు, శంకర్, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మజ్జి కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-కాశీబుగ్గ : ప్రముఖ న్యాయవాది మజ్జి ఆనందరావు ఇటీవల మృతిచెందిన సమాచారం తెలుసుకున్న పలాస కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్‌లు ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అనేక సేవలు అందించారని, ఆయన మృతి చాలా బాధాకరమని అన్నారు. అలాగే పలాస మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దువ్వాడ శ్రీనివాస్ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న వారు ఆయన స్వగ్రామానికి చేరుకొని శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట డొక్కరి రాజారావులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం : ఎంపీపీ

విశాలాంధ్ర-సోంపేట : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. ఆయన పట్టణంలోని హనుమాన్‌వీధి, పాతస్టేట్‌బ్యాంక్ వీధుల్లో సర్పంచ్ నగిరి ప్రభావతితో కలిసి బుధవారం మంచినీటి బోరుబావులను ప్రారంభించారు. ప్రజల అవసరాలు తీర్చడంలో సీఎం వైఎస్ జగన్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అక్క చెల్లెమ్మ జీవితాల్లో వెలుగు నింపడమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర-టెక్కలి: మహిళా సాధికారతే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక వైయస్ఆర్ ఆసరా పథకం అని ఎమ్మెల్సీ దువ్వాడ. శ్రీనివాస్ అన్నారు. స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో వైస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. టెక్కలి మండలం లో 1317 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి అని 13,692మంది మహిళలకు రూ.9,72,98,501 ల సొమ్మును నేరుగా వారి ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ. వాణి, ఎంపీపీ అట్ల.సరోజినమ్మ, మండల కన్వీనర్ బగాది. హరి, మండల జేసీఎస్ కన్వీనర్ శిగిలిపల్లి. మోహన్, వైస్ ఎంపీపీ లు పేరాడ. రమేష్, మన్నేల. కిషోర్, మండల వ్యవసాయ సలహా మండలి పినకాన. వైకుంఠ రావు, సర్పంచ్ గొండేల. సుజాత, టెక్కలి మండల సర్పంచ్ లు ఎంపీటీసీ లు, డిఎల్ డి ఒ లు, వెలుగు ఏసీ శ్రీరాములు, ఎంపిడిఒ, మండల తహసిల్దార్, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్ లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి : జడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-కంచిలి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీ చైర్ పర్సన్ పీరియా విజయ అన్నారు. మండలంలోని డిజిపురం సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్పర్సన్ విజయ మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు. సారధులు వాలంటీర్లకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అన్నివర్గాల వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి తెలియజేసి, వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం ఎక్కల పంచాయతీ పరిధిలో ఎక్కల-కేసరిపడ తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి, ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, సర్పంచులు కొనపల సురేష్, రిషికేష్ పాత్రో, రంగాల గాయత్రి, కే చంద్రమ్మ, ఎంపిటిసిలు హేమావతి, రాజు లతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION AT SRIKAKULAM.

C.C.18 / 2023

BETWEEN:
Balijepalli Venkata Ramanamurthy, Alias Kondababu .... Complainant
AND
R1 Sagi Appala Narasimha Raju
R2 Kothakota Yoganand .... Opposite Parties

To
R1. Sagi Appala Narasimha Raju, Managing Director, Sai Satya Township, Rams Plaza, D.No.43-11-SP-16, Railway New Colony, Visakhapatnam City and District.

NOTICE

Please take Notice that the above C.C.18/2023 filed for the purpose of Registration of Plots. The above matter Stands posted on 17-04-2023 for your appearance before the Hon'ble District Consumer Forum, therefore you are hereby directed to appear before the honourable court on 17-04-2023 at 10.30 a.m. either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

by Court Order
Sampathirao Vasudeva Rao, Advocate
Srikakulam. Cell: 9440513541

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : బాబూ జగజ్జీవన్ రాం ను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం వెల్లడించారు. బాబూ జగజ్జీవన్ రాం 116వ జయంతి సందర్భంగా బుధవారం బాపూజి కళామందిర్ లో ఏర్పాటు చేసిన బాబూ జగజ్జీవన్ రాం జయంతోత్సవాలలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ పాల్గొని ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి గొప్ప పూజ్యనీయమైన రోజని కొనియాడారు. బీహార్ లోని ఒక గ్రామంలో జన్మించినట్లు చెప్పారు. సియాచిన్ లో తీవ్రమైన మంచులో బాబూ జగజ్జీవన్ రాం సైనికులతో నిలిచినట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యునిగా నలభై ఏళ్ళపాటు కొనసాగి వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు భారత ప్రభుత్వం అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పార్లమెంటులో, 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గా వివిధ శాఖల మంత్రిగా పని చేసినట్లు వెల్లడించారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే, బాబూ జగజ్జీవన్ రాం దళితులకు రిజర్వేషన్ రూల్స్ అమలు చేసినట్లు చెప్పారు. బాగా చదువుకొని సొంత ఊరు, జిల్లా, రాష్ట్రం, దేశానికి ఉపయోగపడాలన్నారు. బాబూ జగజ్జీవన్ రాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బొడేపల్లి నర్సింహులు, ఆర్డీఓ బి. శాంతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. గెడ్డమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు, తహసీల్దార్ వెంకటరావు, దళిత సంఘాల నాయకులు నాయకులు బోసు మన్మధరావు, రానా శ్రీనివాసరావు, కె. వేణు, తైక్వాండో శ్రీను, దాసరి తిరుమలరావు, ఎస్వి రమణ మాదిగ, అలజంగి చిన్నారావు, చింతాడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకులు బోసు మన్మదరావు, అంబేద్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు, ప్రొఫెసర్ ఎన్. చిన్నారావు, బి. నారాయణరావు, కె. రాంగోపాల్, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు చిన్నారావు, ఎస్సీ ఎస్టి టీచర్లు దళిత సంఘం అధ్యక్షులు బోనెల రమేష్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు అరసవల్లి కూడలిలో ఉన్న బాబూ జగజ్జీవన్ రాం విగ్రహానికి రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు బహుముఖ ప్రజ్ఞాశాలి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి

ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిడి జివి చిట్టి రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన జగ్జీవన్ రామ్ స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగారన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంఘ సేవకుడిగా, రాజకీయ నాయకుడిగా ఆయన చేసిన సేవలు నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. సుదీర్ఘకాలం పాటు పార్లమెంటు సభ్యుడుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో మంత్రి పదవులను చేపట్టి పదవులకే వన్నెతెచ్చారని ఆయన అన్నారు. నిస్వార్థమైన సేవకు బాబు జగ్జీవన్ రామ్ చిరునామాగా మారారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూప రాణి, పరిపాలనాధికారి ప్రసాదరావు, కార్యక్రమ అధికారి కె.వి అప్పలనాయుడు, హెచ్ ఆర్ మేనేజర్ వి శ్రవణ్ కుమార్, సూపరింటెంట్లు శ్రీనివాసరావు, మురళీధర్, ఎం రవికుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్‌లో : భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు స్థానిక పెద్దపాడు రోడ్డులో ఉన్న మారుతీవాకర్స్ క్లబ్ యోగా భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. యోగాచార్య మావూరి నాగేశ్వరరావు, మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్ కొంక్యాన మురళీధర్, సభ్యులు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు రూపొందించారన్నారు. గౌరవాధ్యక్షులు వి.వివేకానంద్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ రైతు, దళిత, జనరుద్ధరణకు ఎంతో సేవలు చేశారు. యోగా గురువు ఓంకార స్వామి, కార్యదర్శి వి. నాగేశ్వరరావు, కోశాధి కారి పి.నారాయణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, కామరాజు, వై.శ్రీనివాసరావు, శివన్నాయుడు, వి.వెంకటరావు, గోవిందరావు, బి.శంకరరావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా నగరంలోని వసగాడ సూర్యనారాయణ మిల్లు



జంక్షన్‌లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి యువ నాయకులు, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గొండు శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. 1935లో 'హామండ్ కమిషన్' ముందు హాజరై మొదటిసారిగా అంటరాని వర్గాలకు ఓటుహక్కు కావాలని డిమాండ్ చేశారని వివరించారు. గార మండల ఎంపిపి గుండ భాస్కర్ రావు, మాజీ ఏఎమ్‌సీ చైర్మన్ ముకళ్ళ శ్రీనివాసు, గార మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణమూర్తి, మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ వంద్రంకి శంకర్, టీడీపీ సీనియర్ నాయకులు పివి రమణ, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కంచు దశరథ, గార మండల ప్రధాన కార్యదర్శి బడగళ వెంకట అప్పారావు, టిఎన్‌టియూ నియోజకవర్గం అధ్యక్షులు దొండపాటి నవీన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, అలికాం సర్పంచ్ రంధి అప్పలస్వామి, ఆలికం ఎంపిటిసి వాడాడ నాగేశ్వరరావు, మాజీ పీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకర్ రావు, శాలిహుండం ప్రెసిడెంట్ కొంక్యాన అదినారాయణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేంద్ర యాదవ్, గార మండల మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాళ్లీ యార్రన్న రెడ్డి, మాజీ పీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొంక్యాన రమణ మూర్తి, తూలుగు మాజీ సర్పంచ్ కొయ్యన జగదీష్, బైరి మాజీ సర్పంచ్ ఎందు చిన్నారావు, మాజీ ఎంపిటిసి అంబటి వైకుంఠం, మండల తెలుగు రైతు సంఘం అధ్యక్షులు బగ్గు నలమహారాజు, మాజీ ఎంపిటిసి ఎందు అమ్మన్న రావు, పేట పద్మా, మండల తెలుగు యువత కార్యదర్శి చెన్న రమణ, జిల్లా కళ్యాణ్ రామ్ మరియు టౌన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుర్రి మధు, రావాడ భాస్కర్, ముద్దాడ గున్నయా, తాన్ని సూరిబాబు, గొండు శ్రీను, తదితరులు పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాతపట్నంలో : కేంద్రం కోర్టు కూడలిలో వున్న స్వాతంత్ర్య సమర

యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిన్న వయస్సులో బాబు జగ్జీవన్ రామ్ మొట్ట మొదటి కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారని అన్నారు. 1974లో భారత దేశంలో ఆహార సంక్షోభం ఏర్పడినప్పుడు ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రిగా పనిచేసి ఆహార కొరత నివారించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత కాలంలో ఎన్నో అవమానాలు, ఆటంకాలు ఎదుర్కొని సమాజాన్ని ప్రభావితం చేయగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుదర్శన్, యాజ్జల అప్పల స్వామీ, కొరసవాడ సర్పంచ్ ఉమ ,భాస్కర రావు, రవి కుమార్,మెట్ట రామారావు,, శ్రీను, అప్పన్న, రమేష్ ,మెట్ట రామారావు, గణపతి మాస్టర్, జ్యోతి, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖ రావు, లింగాల వెంకట కృష్ణారావు తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో : ఆదర్శప్రాయుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ నిత్య స్మరణీయుడని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసుపేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని సంస్కారభారతి విద్యాసంస్థల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 30 ఏళ్లుగా వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసి ఉప ప్రధానిగా వ్యవహరించి కేంద్ర రక్షణ మంత్రిగా ఇండోపాక్ యుద్ధంలో కీలకపాత్ర పోషించిన ఆయన ప్రస్తుత రాజకీయాలకు ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిబాబు, ఎఓ పాపారావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కవిటిలో : మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిగా, మాజీ ఉప ప్రధాని గా దేశానికి అనేక సేవలందించిన బాబు జగజ్జీవన్ రామ్ 115 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి అనేక సేవలు అందించారని దళితులకు అనేక మహోన్నత సేవలు అందించిన మహనీయుడని ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. సూర్యనారాయణ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఎంపీటీసీ సభ్యులు నీలాచలం, ఎంపీటీసీ ప్రతినిధి దుద్ధి ధర్మారావు, వైయస్ రమణ, ఏపీవో భాస్కరరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : అసలైన జాతీయ సమైక్య వాది ఓటమి ఎరుగని

జాతీయ నాయకులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా సీనియర్ నాయకు లు లోపింటి నారాయణ రావు అన్నారు. ఆమదాలవలస జూనియర్ కాలేజీ ఆవరణ్లో తేది జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్య క్రమం బుధవారం నిర్వహించారు. 50 సంవ త్సరాల పార్లమెంటు సభ్యుడిగా అందులో 33 ఏళ్ల కేంద్రమంత్రిగాను పదవులు నిర్వహించి భారతదేశ ప్రజా స్వామ్యాన్ని ఉన్నత శిఖరాలలో నిలిపారని అన్నారు. ఉపరాష్ట్ర పతిగా ఆయన చేసిన సేవలు మరువలేని వని తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ ప్రజలు మేలుకోరే చట్టాలను తీసుకురావడంలో జగ్జీవన రావుది కీలకపాత్ర అని అన్నారు. కేంద్ర మంత్రి గా భారత ఉప ప్రధానమంత్రి గా దేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వాలని వారి ఆశయాలు ను ఎస్సీ, ఎస్టి, బిసి ల నాయకులు ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఆమదాలవలస నియోజ కవర్గం దళిత నాయకులు రావాడ వెంక టరావు, బొత్స వెంకటరమణ, నవిరి గణేష్, గొల్లపల్లి సింహాద్రి, బైరెడ్డి శ్రీనివాస రావు, గేదెలహరి, నవిరి చిన్నారావు, పెంకి రాజ శేఖర్, సవలపురపు రామారావు, గుండు కరుణాకర్ కుర్మాన షణ్ముఖ రావు, నవిరి రమణ నవిరి గురుమూర్తి మురపాక ఈశ్వరరావు గాజులకొల్లివలస గాంధీనగర్ తిమ్మాపురం పార్వతీశంపేట వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టెక్కలిలో : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో ఎండీవో, తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న 'గెలుపు' మనందరి బాధ్యత

- ఈనెల 7నుండి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం
- వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రానున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా జగనన్నని గెలుపించుకోవటం మనందరి బాధ్యతని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ తరపున సచివాలయ కన్వీనర్లతో పాటు గృహ సారధులు తొలిసారి ఒక భారీ పార్టీ కార్యక్రమంతో ఈనెల 7వ తేదీ నుండి

14రోజుల పాటు ప్రజలతో మమేకం కావటానికి ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేస్తామన్నారు. ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలుగానే కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే బాధ్యత గల పౌరులుగా పనిచేస్తారని తెలిపారు. ప్రభుత్వం పనితీరుపై పార్టీ పట్ల ప్రజల అభిప్రాయాన్ని, సంతృప్తిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రధానమైన నినాదాం మా నమ్మకం నువ్వే జగన్ అందుకే ఈ నినాదాన్ని కూడా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఒక ప్రధాన అంశంగా పెట్టామన్నారు. గత ప్రభుత్వాల ఆలోచనలకు భిన్నంగా, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండే లక్షణం రాజకీయ పార్టీలకు ఉండాలని, అలాగే ప్రజలతో మమేకమై ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డిని రెండవ సారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా బాబూ జగ్జీవన్‌రావు జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి, పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, సారవకోట జెడ్పీటిసి, వరుదు నాగేశ్వరమ్మ, సుడా, శ్రీశైన, పొందరి కార్పొరేషన్ ఛైర్మన్లు, కోరాడ అశాలత గుప్తా, చీపురు రాణీ కృష్ణమూర్తి, రాజాపు హైమావతి అప్పన్న, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, ముద్దాడ బైరాగినాయుడు, పాగోటి రాజారావు, పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, గెళ్ళంకి వెంకటరావు, పలు కార్పోరేషన్ డైరక్టర్లు, సదాశివుని కృష్ణ, పొట్నూరు సాయిప్రసాద్, జెసిఎస్ మండల కన్వీనర్లు, నక్క తులసీదాస్, సురంగి నర్సింగరావు, కణితి సత్తిబాబు, ధర్మాన జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లలుదాటిన భగత్‌సింగ్ ట్రస్ట్ సేవలు

అనారోగ్య పీడితులకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంటి భద్ర గ్రామం కేంద్రంగా గత రెండేళ్లుగా వివిద సేవలు అందిస్తున్న భగత సింగ్ ట్రస్ట్ సేవలకు ఎల్లలు లేవని చెప్పాలి. ఎల్.ఎన్. పేట మండలం చిన్నకొల్లి వలస గ్రామనికి చెందిన వట్టి సోమేశ్వరరావు గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న భగత్ సింగ్ ట్రస్ట్ నిర్వాహకులు బాధితుడు సోమేశ్వరరావు ఇంటికి బుధవారం వెళ్లి 15 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. అదేవిధంగా కొత్తూరు మండలం కార్లెమ్మకు చెందిన కనవకాల సరోజిని భర్త కొంతకాలం క్రితం మృతిచెందారు. పిల్లలను పోషించడం కష్టమైన తరుణంలో సరోజిని రెండు కళ్ళు కనిపించని పరిస్థితి ఎదురయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న భగత్‌సింగ్ ట్రస్ట్ నిర్వహకులు సరోజిని ఇంటికెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు.

చురుకుగా సంబరాల పనులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల మహోత్సవానికి ఏర్పాట్లు చురుకుగా సాగు తున్నాయి. ఈ నెల 17 నుండి నెల రోజుల పాటు అమ్మవారి సంబరాలు అంబరాన్ని తాకేలా చేపట్టా లని ఆలయ ఉత్సవ కమిటి భావించి సన్నాహాలు చేస్తుంది. సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా బాహుబలి సినిమా సెట్‌లో మాహిష్మతి సామ్రాజ్య కోట ప్రవేశ ప్రకారాన్ని పోలిన ఆకారంతో నిర్మాణం చరరుకుగా జరుగుతుంది. పశ్చిమబంగాకు చెందిన కళా కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ నిర్మాణంలో పాల్గొంటున్నారు. పాత బస్టాండ్ కూడలిలో ఈ ప్రత్యేకమైన గేట్ ఏర్పాటు చేస్తుండటంతో దాన్ని తిలకించేందుకు ప్రజలు క్యూ కడుతున్నారు. మరోప్రక్క పట్టణానికి ఉత్తర దక్షిణ ప్రవేశ మార్గాల్లో కూడా గేట్లు ఏర్పాటు చేయడంతో పాటు దారి పొడువునా విద్యుత్ దీపాలంకరణలు జరిపిస్తున్నారు. ఆలయం వద్ద అందర్నీ ఆకట్టుకునేలా అలంకరణ పనులు చేస్తున్నారు. మరో పదిహేను రోజులు మాత్రమే ఉండటంతో స్థానికులు, ఉత్సవ కమిటీలో ఉత్కంఠ నెలకొంది. సంబరాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఇదివరకే ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్రప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావులు సమావేశాన్ని నిర్వహించి సూచనలు చేసారు. సంబరాలకు ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుంది. మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ ఉత్సవ నిర్వాహణ కమిటీతో సంప్రదింపులు జరుపుతు స్థానికంగా తీసుకోవాల్సిన చర్యలను సమీక్షిస్తున్నారు.

విధుల్లో చేరిన కమిషనరు...

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆరోగ్య సెలవుపై వెళ్లిన పురపాలక సంఘ కమిషనరు ఎం. రవిసుధాకర్ బుధవారం తిరిగి విధుల్లో చేరారు. సుమారు 94 రోజులు మెడికల్ లీవ్‌పై సుధాకర్ ఉన్నారు. ఈయన ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి సెలవుపై వెళ్లగా ఇప్పటి వరకు పురపాలక సంఘం ఏ.ఈ కె.అప్పలనాయుడు కమిష నరుగా పూర్తి అదనపు భాధ్యతలు ఇప్ప టివరకు నిర్వహించారు. పని ఒత్తిడి కారణంగా సెలవు పెట్టాల్సి వచ్చిందని అప్పట్లో కార్యాలయ వర్గాలు వెల్లడించి నప్పటికీ ఆయన సెలవు పై పలు అను మానాలు చక్కర్లు కొట్టాయి. అప్పట్లో ప్రభుత్వ భూములు దురాక్రమణ, చెరువు గర్భాల్లో తవ్వకాలు, ఆక్రమణలు, పట్టణంలోని ఖాళీ జాగాలను బడ్డీ కోట్లు ఏర్పాటుకు అందించాలని ఆరోపణల నేపథ్యంలో పాలకులు సెలవుపై వెళ్లాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఆయన సెలవులో లో ఉండగా పాల బంధు చెరువు దురాక్రమణ వంటి అంశాలు బహిర్గతమయ్యాయి. మున్సిపా లిటీ పరిధిలో జరిగిన కొన్ని పనులు పై అక్రమాలు చోటుచేసుకున్నాయని అవి ఆడిట్లో బయటపడతాయని ఉద్దేశంతోనే సెలవు పెట్టారని కొందరు బహిరంగంగానే ఆరోపణ చేశారు. గత నెలలో ఆర్డీ పరిశీలన అనంతరం ఇటీవల జరిగిన ఆడిట్ లో అక్రమాల అంశం బయటపడకపోవడంతో మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకు న్నారు. దీంతో ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తిరిగి విధుల్లో చేరారు.

9న జీ తెలుగు సూపర్ క్వీన్-2 ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో ప్రముఖ టెలివిజన్ ఛానల్ జీ తెలుగు 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి ఈనెల తొమ్మిదో తేదీన ప్రారంభిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి తెలిపారు. ప్రేక్షకులకు వినోదం వంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. అని, ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుందన్నారు. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, జీ తెలుగులో చానల్లో ప్రసారం కానందని చెప్పారు. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీ పడనున్నారని వివరించారు.

కూల్చివేసిన కాలనీలు ఎమ్మెల్సీ దువ్వాడ పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాలపురం గ్రామంలో జగనన్న కాలనీ నిర్మాణం స్థలంలో నిర్మించిన ఇంటి కట్టడాలను అక్కడి తెలుగుదేశం పార్టీ కూల్చివేసిన దృశ్యాలు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, టెక్కలి జడ్పీటిసి దువ్వాడ వాణిలు, బుధవారం పరిశీలించారు. దళిత, పేద, బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాలనీలో నిర్మించేందుకు స్థలాన్ని మంజూరు చేస్తూ అదే స్థలములో గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని, ఇటువంటి పరిస్థితుల్లో నిర్మించుకుంటున్న కాలనీలను పొక్లెయిన్‌తో తొలగించడం అమానుష చర్యని ఆయన ఖండించారు. ఆయనతోపాటు ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, జడ్పీటిసి పాలవసంపరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధుల లు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, స్థానిక సర్పంచ్ మార్పు అశోక్ కుమార్, మూలపేట సర్పంచ్ జీరు బాబూరావు, మండల వైకాపా కన్వీనర్ కోత సతీష్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీరంగం వీరస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు ఉన్నారు.

వైసీపీకి సలహా'దారులు'.... కేడర్‌లో ఆందోళనలు

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గం వైసీపీ క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొనే విధంగా తయారయ్యాయి. ఇలాంటి పరిస్థితులు నెలకొనడానికి కొంతమంది సలహాదారులు కారణమవుతున్నారనే అపవాది వినిపిస్తోంది. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు పక్కదారి పట్టించే విధంగా ఆయనను అప్రతిష్ట పాల్జేసే విధంగా సలహాదారులు తయారయ్యారని ప్రచారం జరుగుతోంది. వైసీపీ పార్టీ పురోభివృద్ధి లేకుండా ఎదురీదే పరిస్థితులు నెలకొనడానికి ఆయనకు రాజకీయంగా సలహాలు ఇచ్చే వారేనని, పార్టీ శ్రేణులు బహాటంగా పేర్కొంటున్నారు. ప్రముఖ వైద్యునిగా ఉంటూ వైసీపీ రాజకీయాల్లోకి 2017లో ప్రవేశించి 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీషాపై సుమారు 17వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సీదిరి అప్పలరాజు అనతి కాలంలోనే మంత్రి పదవి అధిరోహించడంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వద్ద రాజకీయ పరిస్థితులు అనుకూలించాయి. ప్రభుత్వం ఏర్పడి సుమారు నాలుగేళ్లల్లో జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని అభివృద్ధిని పలాస నియోజకవర్గంలో కనిపించే విధంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రయత్నిస్తుంటే ఎటువంటి రాజకీయ అనుభవం, పరిజ్ఞానం లేని భజన పరులైన సలహాదారుల సలహాలతో నియోజకవర్గంలో వైసీపీ దారి తప్పుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2011లో వైసీపీ అవిర్భవించిన తరువాత 2019 వరకు పార్టీ కోసం పని చేసిన సీనియర్లు, జెండాలు పట్టుకొని 9 ఏళ్ల తిరిగి ప్రత్యార్ధి రాజకీయ పార్టీలు అణచివేతకు గురైన కార్యకర్తలు నేడు మంత్రి సలహాదారులతో కనుమరగయ్యారని, ప్రస్తుతం వీరంతా స్థబ్ధతగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు రాజకీయ తప్పుడు సలహాలు ఇస్తూ కొంతమందిపై లేనిపోని చాడీలు చెప్పి వారిని దూరం చేసి పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారని, కొంతమంది సీనియర్ కార్యకర్తలు మనస్థాపం చెందుతున్నట్లు తెలుస్తోంది. భజన పరులైన ఈ సలహాదారులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పేరు చెప్పుకొని చాలా వరకు చేతివాటం ప్రదర్శిస్తూ వీరు ఎస్టేట్ దందాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సలహాదారులు అక్రమంగా ఆర్జించేందుకు విచ్చలవిడిగా అక్రమ వ్యాపారులు సాగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వీరు వైసీపీ పార్టీని నడి సముద్రంలో నట్టేట ముంచే విధంగా నియోజకవర్గంలో కష్టాలు వచ్చే విధంగా తయారయ్యారని ఆరోపణలు వినవస్తున్నాయి. మరో ఏడాది కాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచన ప్రాయంగా తెలపడంతో అప్పటి వరకు సలహాదారుల అడుగులు ఇలాగే కొనసాగితే పార్టీకి గడ్డు పరిస్థితులు దాపురించే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పార్టీ శ్రేణులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే సలహాదారుల సూచనలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అమలు చేస్తున్నారో లేదో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నా నియోజకవర్గంలో మాత్రం సలహాదారుల చేష్టలు మితిమీరిపోయాయనే ప్రచారం జోరుగా వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వీరిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అడ్డుకట్ట వేస్తారో లేదో చూడాల్సి ఉంది. ఇదిలా ఉండగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తనదైన శైలిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కంకణం కట్టుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే ఆయన మదిలో ఉన్న ప్రణాళికలను ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే అమలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే ఉద్దానం కిడ్నీ రోగుల కోసం 50 కోట్ల రూపాయలతో 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మాణం పూర్తి కావస్తూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా తయారవుతుంది. కాశీబుగ్గ నుంచి అక్కుపల్లి మీదుగా వజ్రపుకొత్తూరు వరకు డబుల్ రోడ్డు, పలాస పై ఓవరు వంతెన నిర్మాణ పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. ఇవి పూర్తి అయితే రాబోయే ఎన్నికల్లో డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలిచేందుకు దోహద పడతాయని పరిశీలకులు పేర్కొంటున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీషా రూపంలో డాక్టర్ అప్పలరాజుకు మరో అవకాశం వస్తుందని, ఆయన వెంట నాయకులు లేకపోయినా ప్రజలు బ్రహ్మరథం పట్టే సూచనలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి అప్పలరాజు పాత క్యాడరును కలుపుకొని పోయి రాబోయే ఎన్నికలకు సిద్ధమైతే గత మెజార్టీ కన్నా మరింత మెజార్టీతో విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. మరి వారి ఆలోచనలకు మంత్రి డాక్టర్ సీదిరి దగ్గరవుతారో లేదో వేచి చూద్దాం.

రక్తదానం చేద్దాం... ప్రాణాలను కాపాడదాం

రక్తదాన శిబిరం ప్రారంభించిన రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రక్తదానం చేయడం ద్వారా రక్తదాతలు ఎందరో ప్రాణాలను నిలుపుతున్నారన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే రక్తదాతలే నిజమైన హీరోలని పేర్కొన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాంతో పాటు సీనియర్ జర్నలిస్ట్ ఎం. సుధీర్ వర్మ, అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్ తదితరులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అల్లు అర్జున్ అభిమానులను తమ్మినేని సీతారాం అభినందించారు. వారి సేవలను కొనియాడారు. శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ సేవా కార్యక్రమాలంటే ఎప్పుడు మెగా ఫ్యామిలీ అభిమానులు ముందు ఉంటారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో నిత్యం రక్తదాన శిబిరాలను చిరంజీవి ఫ్యామిలీ అభిమానులు విరివిగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని వాటిలో పాల్గోవడం తనకి ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆద్వర్యంలో సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు.

- రక్తదాతలకి జ్ఞాపికలను అందజేసిన తైక్వాండో శ్రీను.. రక్తదానం చేసిన ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులకి జ్ఞాపికలను అఖిల భార చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను చేతుల మీదుగా అందజేసారు. శ్రీకాకుళంతో పాటు ఆమదాలవలస, ఎచ్చెర్ల తదితర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు రక్తదానం చేయగా వారందరినికి కూడా పేరుపేరున అభినందించి నాయకత్వం వహించిన వారికి మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తైక్వాండో నవీన్ ,భాను, తాళాడ శేఖర్, అర్జున్ యలమంచిలి(బన్ని),గిరి,పవన్ లతో పాటు ,టీం రామ్ చరణ యువత శ్రీకాకుళం జిల్లా ప్రతినిధులు లింగాల హరీష్, తైక్వాండో గౌతమ్, జిల్లా పవన్ కళ్యాణ్ అధ్యక్షులు గొర్లె కిరణ్ , పెయ్యల చంటి,సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, జిల్లా వరుణ్ తేజ అభిమాన సంఘ అధ్యక్షుడు శీర రాజు, పంకు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేసిన వాలంటీర్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ కార్యదర్శి, పరవటి తేజారావుకు గత కొంతకాలం నుంచి ఆరోగ్యం సమస్యలు తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో. మేఘవరం వెళ్లి పింఛను అందుకోలేని పరిస్థితులు లో ఉన్న ఆయనకు, మేఘవరం వాలంటీర్ పి రాజేశ్వరి టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి వెళ్లి పింఛన్‌ను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకి పింఛను అందజేయడం పట్ల స్థానిక సర్పంచ్ పరవటి సునీత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు అభినందించారు.

అంతర పంటల సేద్యంలో అదనపు ఆదాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలోని గ్రామపంచాయతీలైన నిమ్మతొర్లు వాడ, చేపేనపేట, జీకె వలస గ్రామాలలో రైతులు చెరుకులో అంతర పంటలు సాగు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాలలో ప్రతిరోజు రైతులకు అందుబాటులో ఉండి వారితో ప్రకృతి సాగు విధానాలను మరియు అంతర పంటల వలన లాభాలను వివరిస్తూ ఆ దశగా ముఖ్యంగా చెరుకులో అపరాలను అంతర పంటలుగా వేసి రైతులు సాగు చేస్తున్నారు. వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి రావు మాట్లాడుతూ చెరుకు అనేది ఏకదళపంట అందువలన ద్విదల జాతికి చెందిన పెసర లేదా మినుము పంటలను చెరుకు నాటిన దశలోనే వేసుకోవడం వలన ప్రధాన పంటకు అవసరమైన పోషకాలు అన్నీ కూడా అందుతాయని, అలాగే ఏదైతే అంతర్పంటగా వేస్తామో దాని యొక్క ఆదాయం రైతుకు అదనంగా వస్తుందని, దీనివల్ల రైతులు పంటలు అదనపు ఆదాయాన్ని పొందగలుగుతారన్నారు. ఈ విధంగా తాము చెరుకులో ముఖ్యంగా అంతర్ పంటలుగా మినుమును వేయిస్తున్నామని అలాగే నవధాన్యాలను కూడా రైతులు వేస్తున్నారని తెలిపారు.

చంద్రబాబును విశాఖ విమానాశ్రయంలో కలిసి ఎంజీఆర్

విశాలాంధ్ర-పాతపట్నం : విశాఖపట్నంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సదస్సుకు విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని పాతపట్నం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు, విశాఖ విమానాశ్రయంలో కలిసి ఘనంగా సత్కరించారు.

తెదేపా జోనల్ స్థాయి సమావేశానికి సంతబొమ్మాలి నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విశాఖపట్నం కన్వెన్షన్ హెూటల్లో జరిగిన తెలుగుదేశం పార్టీ జోనల్ స్థాయి సమావేశానికి సంత బొమ్మాలి మండలం నుంచి పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పిట్ట రాజులు, సూరాడ దాసురాజుతోపాటు, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం సొంతం

మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-కవిటి : రసాయన ఎరువులను నిర్మూలించి ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం ద్వారా ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ రైతులకు సూచించారు. ఈ మేరకు బట్టివానిపాలెం, కర్రీ వానిపాలెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సేద్యంపై మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. రాగిపంటలో వచ్చే తెగ్గులకు ప్రకృతి వనరుల కేంద్రంలో ఉన్న కాషాయాలు,ఉత్పత్తులను వాడాలనీ సూచించారు. ఈ సందర్భంగా రాగులు పంట సాగులో రైతులు సమస్యలు పలువురు రైతుల అనుభవాలు అడిగి తెలుసుకున్నారు. రసాయన సంబంధ వ్యవసాయాన్ని నిర్మూలించి ప్రతీ ఇంటికీ ప్రకృతి ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి తులసయ్య, రైతులు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భవిష్యత్తు జగనన్నతోనే ముడిపడి ఉంది

- గత ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చారిత్రకం
- ఇదే విషయాన్ని ప్రజానీకానికి క్షుణ్ణంగా వివరించాలి
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే ముడిపడి ఉందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు 14 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలో ప్రతి గ్రామంలోనూ పండుగ వాతా వరణంలో నిర్వహించాలని ఆయన కోరారు. ఇందులో భాగంగా పార్టీ నియమించిన కన్వీనర్లు,గృహసారథులు ఒక మిషన్ మోడ్ లో బాధ్యతగా, ఫోకస్డ్ గా సుశిక్షితమైన సైనికుల్లా దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షాలు వికృతి చేష్టలతో ముఖ్యమంత్రి చేపడుతున్న పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్న తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ఆయన సూచించారు. గత నాలుగేళ్లుగా ముఖ్య మంత్రి చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజల్లో, వారి మనసుల్లో దాగి ఉన్న దృక్పథాన్ని తెలుసుకోవాలని కోరారు. పార్టీ అందజేసిన ప్రచార సామగ్రిని ఆయా గ్రామా ల్లో జె సి ఎస్ కన్వీనర్ తో,పార్టీ ముఖ్య క్యాడర్ తో కలిసి పంపిణీ చేయాల న్నారు. సచివాలయ కన్వీనర్లు , వాలంటీర్లు, గృహసారదులు స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఇతర పార్టీ నాయకులతో కలిసి ఏప్రిల్ 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటి ఇంటికి జగనన్నే మా భవి ష్యత్తు ప్రచార కార్యక్రమంను ప్రతి ఇంటి వద్ద సుమారు 15 నుండి 20 నిమిషాలు పాటు గడపాలన్నారు.ప్రచార సందేశాన్ని వివరించి వారి మద్దతు కోరాలన్నారు. గత ప్రభుత్వం కంటే మన ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత మంచి జరుగుతుంది అనే కరపత్రాన్ని చదివి,దానిని ఇంటి వారికి అందజేయాలన్నారు. ప్రజా మద్దతు పుస్త కాలలో ఉన్న ప్రశ్నలను ఇంటి వారిని అడిగి సమాధానాలను పూరించి ఆ ఇంట్లో వారికి రసీదు ఇవ్వాలన్నారు.ముఖ్యంగా ఇంటి యజమాని అనుమతితో వారి ఫోన్ మరియు ఇంటి డోర్ పై మొబైల్ మరియు డోర్ స్టిక్కర్లను అతికించాలన్నారు. జగనన్న పాలనకు మద్దతు తెలిపేందుకు 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఇంటి యజమానికి అభ్యర్థించాలన్నారు. ఏప్రిల్ 7 వ తేదీ నుండి జరిగే సచివాలయ కన్వీనర్ల , వాలంటీర్లు మరియు గృహ సారధులు ద్వారా డోర్ టు డోర్ ప్రచారాన్ని మండల ఇంఛార్జ్ లు అయిన మేము పర్యవేక్షిస్తామన్నారు.జగనన్న కు మద్దతు తెలిపే ప్రతి కుటుంబ%శీ% 82960 82960 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చే విధంగా గృహ సారథులు చేసుకోవాలన్నారు.సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారథులు సందర్శించిన ఇళ్లపై మాకు రోజువారి నివేదిక అందజేయాలన్నారు.మన కేడర్ ప్రవర్తన ప్రజలతో వినయపూర్వకంగా మరియు ఒప్పించేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ను ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ జన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు నేను చెప్పను, మండల కో కోఆర్డినేటర్లు అల్లంశెట్టి ఉమా మహేశ్వర రావు అత్తులూరి రవికాంత్ నాయకులు జె కె వెంక బాబు,పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, సంపతి రావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ప్రోత్సహించిన భాస్కరరావు సేవలు భేష్

ప్రధానోపాధ్యాయులు జానకిరామయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు ప్రోత్సహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు తూట భాస్కరరావు సేవలు బేస్ అని ప్రధానోపాధ్యాయులు పి జానకి రామయ్య కొనియదారు. ఈపాఠశాల నుంచి 8వ తరగతికి చెందిన 38 మంది విద్యార్థులకు ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో పాల్గొని, ఉత్తమ విద్యార్థి ప్రశంస పత్రాలు పొందడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. వీరందరినీ భాస్కరరావు ఎన్సిఈఆర్టి తోపాటు ఇతర సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లకు ఎంతో తర్ఫీదు ఇచ్చారని అన్నారు. అనంతరం ప్రశంస పత్రాలను ఉపాధ్యాయులందరు సమక్షంలో విద్యార్థులకు అందజేశారు.

ఆసరాతో మహిళలకు ఆర్థిక ఆసరా : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు : వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పథకంలో భాగంగా అందిస్తున్న ఆర్థికసహాయంతో మహిళలకు ఆర్థికంగా ఎంతో సహకరిస్తుందని ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలకేందరం మార్కెట్కమిటీ ఆవరణలో బుధవారం జరిగిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఆర్థిక బరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్ ప్రభుత్వమని జెడ్పీ చైర్మన్ పిరియా విజయ అన్నారు. డ్వాక్రా మహిళలకు డ్వాక్రా చెక్కులను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి. పార్టీ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్ ఎంపీపీ కె. ఉషారాణి, జెడ్పీటీసీ ఎల్, కాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు పి. రామ్మోహన్. సర్పంచ్ ఆర్, లక్ష్మి, కె, రమణమూర్తి, బి. సునీల్ తదితరులు ఉన్నారు.

ఇల్లాలి గౌరవం పెంచేందుకే పథకాల అమలు

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత దేశ తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా ఆయనకు అంజలి ఘటించారు. ఇల్లాలి గౌరవం పెంచేందుకే పథకాలు విస్తృత రీతిలో అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఇక్కడి ఎఫ్.సి.ఐ.రోడ్,జి.ఎల్.ఫంక్షన్ హాల్ లో ఆసరా పథక లబ్దిదారులతో ఆయన సమావేశం అయ్యారు. సభకు శ్రీకాకుళం రూరల్ మండలం,ఎస్.ఎస్.వలస,అలికాం,భైరివానిపేట,నైర,బట్టేరు,పొన్నాం,చింతాడ ,కె.మన్నయ్య పేట,గేదెలవాని పేటకు చెందిన లబ్దిదారులు విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి నిర్వహణలో కీలకం అయి నిలిచే ఇల్లాలికి ఆర్థిక ఆసరా అందించేందుకు ఈ పథకం అమలు చేస్తున్నాం.

మహిళా సాధికారతలో భాగంగా అన్ని రకాల హక్కులూ కల్పించేందుకు సీఎం నిర్ణయించారు. సాధికారత ప్రయోజనాలు ఇవాళ మహిళలు పొందగలుగుతున్నారు. కష్టం అయినా నష్టం అయినా ఇవాళ మీరు అవమానాలు పాల్పడకుండా ఉండేందుకు ఆసరా పథకం కింద డ్వాక్రా రుణాలు చెల్లింపునకు సీఎం కృషి చేస్తూ ఉన్నారు.

నాలుగు విడతల్లో చెల్లించేందుకు వీలుగా బ్యాంకర్లతో మాట్లాడి ఒప్పించారు. ఇప్పటికే మూడు విడతలు చెల్లించారు. ఇంకా ఒక్క విడత మాత్రమే మిగిలి ఉంది. మీరంతా సంఘాల బలోపేతానికి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. వైసీపీ ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మరోసారి విన్నవిస్తున్నానన్నారు. ఇవాళ కుటుంబమంతా హాయిగా ఉంటున్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన లాంటి పథకాలు అమలు చేస్తూ ఉన్నాం. జగనన్న గోరుముద్ద పేరిట పోషకాహారం అందిస్తూ ఉన్నాం. ఆవిధంగా మధ్యాహ్న భోజన పథకంను సమర్థంగా నిర్వహిస్తున్నాం. మీ పిల్లల చదువులు ధనవంతుల బిడ్డలతో సమానంగా అందేవిధంగా కృషి చేస్తున్నాం. ఇవాళ మీరు అనుభవిస్తున్న సౌకర్యాలు గుర్తించండి.

అలానే పింఛను రెండు వేల ఏడు వందల యాభై రూపాయలు చొప్పున అందిస్తున్నాం. మీరు గత ప్రభుత్వం కన్నా ఇప్పుడు అందుకుంటున్న పథకాలు వాటి ఫలితాలు అన్నింటినీ గుర్తించండి. మరోసారి మీకు మీ పిల్లల ఉన్నతికీ పాటుపడే ప్రభుత్వానికి అండగా ఉండండి. మీకు అధికారం ఇచ్చే అధికారం ఉంది. ఓటు ద్వారా మీరు మద్దతుగా ఉండండి. మీ పిల్లల విద్యకూ, మీ కుటుంబాల గౌరవాన్నీ పెంపొందించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయండి. రేపు అధికారంలోకి వస్తామన్న పార్టీ ఈ పథకాలు అన్నీ వృథా అని విపక్ష పార్టీ ప్రయత్నిస్తోంది.

అంటే వాళ్లు అధికారంలోకి వస్తే పథకాలు ఆపేస్తాం అని నేరుగా చెప్పగలరా ? ఇవాళ పథకాల అమలు అన్నది కష్టం అయినా అమలు చేస్తున్నాం. చంద్రబాబు లా మాట తప్పను. మా నాన్న వైఎస్సార్ మాదిరిగా నాకు కూడా పేరు రావాలి అన్నది జగన్ భావన. మొదట్నుంచీ ఈ ప్రాంతం నాకు అండగా నిలబడుతున్నారు. శిలగాం సింగు వలసకూ - తండే వలసకు మధ్య బ్యాంకు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం. అది త్వరలోనే రూపుదిద్దుకోనుంది. అలానే స్థానిక సమస్యల పరిష్కారానికీ కృషి చేస్తాం. 330 ఇళ్లు ఈ ప్రాంత వాసులకు ఒకేసారి మంజూరు చేశాం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇన్ని ఇళ్లు ఏ ప్రభుత్వం కూడా మంజూరు చేయలేదు. ఈ విషయాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇదేం చిన్న విషయం కాదు.

కష్టమయినా నష్టమయినా ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలూ నెరవేరుస్తున్నాం. అవ్వాతాతలకు పింఛను పేరిట రెండు వేల ఏడు వందల యాభై రూపాయలు అందిస్తున్నాం అంటే అందుకు కారణంగా ఇవాళ మీరు ఇచ్చిన అధికారమే ఇదే కాదు ఇప్పటి పథకాలన్నీ అమలు కావాలంటే ఈ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తేనే సాధ్యం. ప్రభుత్వంలో ఉన్నారు కనుకనే జగన్ ఇన్ని పథకాలను అమలు చేయగలిగారు. అందుకే ఈ విషయాన్ని మీరు గుర్తించి మరోసారి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకుని రావాలని విన్నవిస్తూ ఉన్నాను అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు,

జెడ్పీ సఈవో వెంకట్ రామన్, పిడి.డిఆర్డిఎ విద్య సాగర్, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పైడి శెట్టి జయంతి, జెడ్పీటీసీ రుప్పా దివ్య, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాత బాబు, వై వి సూర్య నారాయణ, అంబటి శ్రీనివాస్ రావు, చిట్టి జనార్ధన రావు, గేదల చంగాల్ రావు, చిట్టి రవి కుమార్,కంచు వసంత, ఉటపల్లి కృష్ణ, చంద్ర మౌళి, జన, వాసు, రామ కృష్ణ, రావాడ మోహన్, యజ్జల గురుమూర్తి, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో మంచి నీటి సమస్య

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మెళియాపుట్టి మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీలో మంచినీటి కొరకు ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నమని స్థానికులు పలువురు తెలియజేస్తున్నారు. మెళియాపుట్టిలో ఇందిరమ్మ కాలనీలోని ఓ కులాయిలో గత కొంతకాలంగా నీరు మురికిగా వస్తుండడంతో పాటు నీరు కూడా సరిపడా అంతగా రావడం లేదని స్థానిక కాలనీ వాసులు తెలియజేస్తున్నారు. వచ్చే నీటిలో చిన్న చిన్న పురుగుల కూడా దర్శనమిస్తు, బురదగా వస్తూ దుర్గంధ భరితంగా ఉంటున్నాయని, వంట చేసేందుకు, త్రాగేందుకుగాని ఇబ్బంది కరంగా ఉంటుందని స్థానికులు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. సంబంధిత శాఖధికారులతో పాటు పంచాయతీ వారు కూడా దీనిపై దృష్టి సారించి ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు ఇక్కడ సమస్యని సకాలంలో పరిష్కారం చేసి ప్రత్యామ్నాయ మార్గాలు చేయాలని కోరుతున్నారు.

యునెస్కో జాబితాలో చేర్చాలని వినతి

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రం ప్రపంచ వారసత్వ సంపద జాబితాలో చేర్చేందుకు యునెస్కో వారితో సంప్రదింపులు జరిపి క్షేత్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ప్రధాన అర్చకులు రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ క్షేత్రం ఒకప్పుడు కళింగ నగరానికి ముఖ్య రాజధానిగా ఉండేదని, యునెస్కో లిస్టులో చేర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

యువకుడి మృతికి కారకులను విడిచిపెట్టేది లేదు : స్పీకర్

విశాలాంధ్ర-పొందూరు : గ్రావెల్ క్వారీని అక్రమంగా నిర్వహిస్తూ భవిష్యత్తు ఉన్న యువకుడి మృతికి కారణమైన వారిని విడిచిపెట్టొద్దంటూ అధికారులను స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశించారు. యువకుడు మృతి చెందిన గ్రావెల్ క్వారీని బుదవారం స్పీకర్ పరిశీలించారు. అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారని, వారి వెనుక ఉన్నవారిపైనా కేసులు పెట్టాలని పోలీసులను ఆక్రమ క్వారీలు నిర్వహిస్తున్నవారు ఎంతటివారైనా ఉపేక్షించేది. లేదన్నారు. ఈయనతో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

లోలుగులో అగ్నిప్రమాదం... రూ.2 లక్షలు నష్టం

విశాలాంధ్ర-పొందూరు : మండలం లోలుగు గ్రామంలో పొట్నూరు సత్యనారాయణ అనే కిరాణాదుకాణం వ్యాపారి ఇంటిలో షార్ట్సర్క్యూట్ కారణంగా మంగళవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి దుకాణం మూసివేసిన తరువాత సత్యనారాయణ కుటుంబం మొదటి అంతస్తులో నిద్రిస్తున్నారు. క్రింద ఫ్రిజ్ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడం తో మంటలు అంటుకున్నారు. అయ్యిడనుంచి మంచం ఇతర సామానులకు అంటుకు న్నాయి. వెంటనే అప్రమత్తమైన వ్యాపారి కుటుంబం మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షలు వరకు నష్టం జరిగిందని సత్యనారాయణ తెలి పారు. ప్రమాదంపై కేసు నమోదు చేస్తారు.